# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 115 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 23 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

### ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్

### సోనియా, రాహుల్‌కు నోటీసులు..మార్చి12కు విచారణ వాయిదా

న్యూఢిల్లీ,డిసెంబరు డిసెంబర్ 22 (నమస్తే ఉదయం): నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనం బాట

### జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(నమస్తే ఉదయం)జనం కోసమే జాగృతి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనం బాట నిర్వహిస్తున్నట్లు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత సోమవారం గద్వాలలోని ఓ హెూటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకే జాగృతి జనంబాట కార్యక్రమం చేపట్టినట్లు అందులో భాగంగా ఈనెల 21, 22 తేదిల్లో గద్వాల జిల్లాలో జాగృతి జనం బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. వేల సంవత్సరాల సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా ఉన్న నడిగడ్డ ప్రాంతం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో ఉండటం ఇక్కడి ప్రజల భాషా తనకు ఎంతో ఇష్టమన్నారు విద్వద్ గద్వాలగా పేరుగాంచిన నడిగడ్డలో సురవరం ప్రతాప్ రెడ్డి ఎందరో కవులు, సాహితివేత్తలకు పాగపుల్లారెడ్డి వంటి ప్రముఖులకు పుట్టినిల్లుగా మారిందని అన్నారు. తిరుమల తిరుపతి వెంకన్న బ్రహ్మోత్సవాలకు గద్వాల నుంచే ఏరువాడ జోడు పంచెలు పంపించడం, రాజోలి, గద్వాల పట్టు చీరలు ప్రపంచ ఖ్యాతిని గడించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు వలస జిల్లా అయిన ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి నోచుకోక ఎలా ఉందో తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి నోచుకోని దుస్థితి ఏర్పడిందని అన్నారు. 2025 సంవత్సరానికి తెలంగాణ వ్యాప్తంగా అక్షర్యాస్యత లో 76 శాతం అర్బన్ ప్రాంతం, రూరల్ గ్రామీణ ప్రాంతంలో 69 శాతం ఉండగా అక్షరాస్యతలో వెనుకడిపోయిందన్నారు. అందులో ఉమ్మడి గట్టు మండలం ప్రపంచంలో రెండవ స్థానంలో ఉండటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. స్వాతంత్ర్య వచ్చి 79 యేండ్లు అవుతున్న నేటికి గద్వాలలో కుటుంబం పరిపాలన కొనసాగిస్తున్నారని, కుటుంబ పాలనతో విద్య, వైద్యం, ఉపాధి అందక ఈ ప్రాంత ప్రజలు వెనుకబడిపోయారని అన్నారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడకి వెళ్లడం పరిపాటిగా మారిందని పార్టీలు మార్చి అధికారం ఛేజిక్కించుకోవడం ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. అలంపూర్ చౌరస్తాలో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి నాసిరకంతో నిర్మించారని, ప్రారంభించడానికి మూడేండ్లు పట్టిందని, వసతులు లేక వైద్యం అందించేందుకు డాక్టర్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గత బీఅర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా మూడు పంపు మోటార్లు ఉంటే ఒక పంపు మోటార్ ఆన్ చేసి కాలువలకు సాగునీరు అందించడంతో పంటపొలాలకు సాగునీరందడం లేదన్నారు. ఆధుని టెక్నాలజీ వాడి పైపు లైన్ ద్వారా సాగు నీరందించాలని కోరారు. తుంగభద్రనదీ తీర ప్రాంతాలలో సీఎం రేవంత్ రెడ్డి బొమ్మ పెట్టుకుని ఇసుక దందా నిర్వహిస్తున్నారని, వందలాది టిప్పరల్ ద్వారా అక్రమ ఇసక దందా నడుస్తోందని దీని వల రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రజలు అసౌకర్యాన్నికి గురవుతున్నారని ,సీఎం రేవంత్ చొరవ తీసుకుని ఇసుక దందాను నిలిపి వేయాలని డిమాండ్ చేసారు. పెద్ద ధన్వాడలో తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల చుట్టు పక్కల గల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దొంగదారిన ఇథనాల్ ప్యాక్టరీ నిర్మించడానికి.ఫర్మిషన్ ఎవరు ఇచ్చారో వారికి తప్పకుండా ఫనిష్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పచ్చని పంట పొల్లాలతోపాటు నదీజలాలు కలుషితం అవుతాయని, ఇథనాల్ ఫ్యాక్టరీ మూసివేసే వరకు 14 గ్రామాల ప్రజల తెలంగాణ జాగృతి తప్పకుండా పోరాడుతుందన్నారు. విత్తనపత్తికి కేంద్రబిందువుగా ఉన్న నడిగడ్డలో సీడ్ మాఫియా వల్ల రైతులు అప్పులో కూరుకపోతున్నారని, కంపెన్ని యజమాన్యాలు నేరుగా రైతులతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుంగభద్రనదీ మీద కొత్తగా గుండ్రేవుల ఎత్తి పోతల నిర్మించేదుకు సన్నాహాలు చేపడుతుందని దీని వల్ల తెలంగాణలో 24 గ్రామాలు మునిగే అవకాశం ఉందని, తెలంగాణలో ఇంచు భూమి కూడా ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. 600 సంవత్సరాలు చరిత్ర గల మల్దకల్ తిమ్మప్ప ఆలయం అభివృద్ధి నోచు కోలేదన్నారు. గద్వాలలో చేనేత కార్మికుల బతుకులు ఆగమ్యగోచరంగా మారిందని, హ్యాండ్ లూమ్ పార్కు శంకుస్థాపనలకే పరిమితమైందన్నారు. ఇక పేదల కోసం అత్త ఇండ్ల పట్టాలు ఇస్తే అల్లుడు గుంజుకుని నిర్మాణాలు చేపట్టడం ఇదీ ముమ్మాటికి ప్రజలను నమ్మించి వంచించినట్లు అని విమర్శించారు గద్వాల ప్రజలు అత్యవసర వైద్యం కోసం నేటికి కర్నూల్ ఆసుపత్రికి వెళ్తున్నారని అక్కడ కర్నూల్ లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేశారని జిల్లా ఆసుపత్రి ని ఆదునీకరించి, స్పెషలిస్ట్ వైద్యులను కేటాయించి నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇక గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నారో ఆయనకే తెలియాలని ఒక వేళ కాంగ్రెస్ లో ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి ఆభివృద్ధి జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధించుకోవాలని, ఒక వేళ బీఆర్ఎస్ లో ఉంటే ప్రతిపక్షం పాత్ర వహించి సమస్యలపై వెంబండించే సాధించుకునేలా పోరాడాలన్నారు.ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టెంపాడు, ర్యాలంపాడు రిజర్వాయర్ లు పూర్తి చేయలేకపోయిందని, లీకేజీల ర్యాలంపాడు రిజర్వాయర్ పూర్తికాక ముందే గట్టు ఎత్తిపోతల పథకం ఎలా పూర్తి చేసి ఎలా సాగునీరు అందిస్తారో అని ప్రశ్నించారు. మొదలు లేదు.. మోక్షం లేకుండా జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు నడుస్తోందని ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. జూరాల మీద ఆదారపడి ఉన్న అసంపూర్తి 99, 102 ప్యాకేజీలు కాలువలను పూర్తి చేసి సాగునీరందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకుల పాఠశాలలు ఇరిగేషన్ భవనంలో నడపడం హాస్యస్పదంగా ఉ ందన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ డైవర్షన్, కరెప్షన్ పాలసీతో నడుస్తోందన్నారు. పాత , కొత్త ప్రభుత్వాలు గద్వాలలో అభివృద్ధి చేయలేకపోయారని మండిపడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జాగృతి పోరాడి సాధించుకునేలా జిల్లాల పర్యటన కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్, బుచ్చిబాబు మరియు జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముగిసిన రాష్ట్రపతి

# శీతాకాల విడిది

### హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం

హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం)

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్మ హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో ఢిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

## 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం)



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 29 నుంచి ప్రారంభం కానున్నాయి. కాగా ఈ సమావేశాల్లో MPTC, ZPTC ఎన్నికల్లో రిజర్వేషన్లు, PACS ఎన్నికలు, మున్సిపల్-కార్పొరేషన్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నట్టు సమాచారం. గత సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆగస్టు 2025లో పంచాయతీ రాజ్ చట్టాల సవరణలకు శాసనసభ ..మిగతా 2లో

## జీహెచ్ఎంసీ వార్డుల పునర్వ్యవస్థీకరణలో

# జోక్యం చేసుకోలేం

### వార్డుల పునర్వ్యవస్థీకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల కొట్టివేత

### ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పిన హైకోర్టు

### డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం)

జీహెచ్ఎంసీ వార్డుల పునర్వ్యవస్థీకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై హైకోర్టులో విచారణ జరిగింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం తెలిపింది.





## రౌడీలా రేవంత్ మాటలు

### కేసీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు

### హామీలపై మాయ మాటలు చెబితే ఎలా

### ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు

### మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

2లో..

## సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థుల్లో ఆసక్తి,ఆలోచన శక్తి, కొత్తదనం పెంచుతుంది: కలెక్టర్ సంతోష్

### గద్వాలలో ఘనంగా జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం







గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22( నమస్తే ఉదయం)విద్యార్థులు పుస్తకాల చదువుకే పరిమితం కాకుండా,వాటిని ప్రాక్టికల్ గా ఉపయోగించి, సమాజానికి ఉపయోగపడేలా ఆవిష్కరణలు చేయాలని జిల్లా కలెక్టర్ సంతోష్ బి.యం సంతోష్ అన్నారు.సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక 2025-26 'శ్రీనివాస రామానుజన్' ప్రదర్శనను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...సైన్స్ ఎగ్జిబిషన్ అనేది ఒక పండుగ లాంటిదని,ఇది విద్యార్థుల్లో ఆసక్తి,ఆలోచన శక్తి, కొత్తదనం పెంచుతుందని అన్నారు.చిన్నప్పటి నుంచి ఇలాంటి ప్రదర్శనల్లో పాల్గొంటే పిల్లల్లో ఇన్నోవేషన్ ఆలోచనలు బలపడతాయని తెలిపారు.జిల్లాలో రెండు రోజుల పాటు వైజ్ఞానిక ప్రదర్శను నిర్వహించినట్లు తెలిపారు.తాను పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడు సైన్స్ ఎగ్జిబిషన్లలో ఎంతో ఆనందంగా పాల్గొన్నానని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.చిన్న వయసులోనే శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెరిగితే భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తోడ్పడే శాస్త్రవేత్తలు తయారవుతారని తెలిపారు.అలాగే సైన్స్ ఎగ్జిబిషన్లు మూఢనమ్మకాలను తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ చెప్పారు.ప్రతి విషయానికి శాస్త్రీయ కారణం ఉంటుందని, ఆధారాలు లేని నమ్మకాలను నమ్మకూడదని ఈ ప్రదర్శనల ద్వారా విద్యార్థులు తెలుసుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా థామస్ ఆల్వా ఎడిసన్ ఉదాహరణను ప్రస్తావిస్తూ,ఆయన బల్బును కనుగొనడంలో ఎన్నోసార్లు విఫలమైనా నిరుత్సాహపడలేదని,ప్రతి ప్రయత్నం ఒక కొత్త పాఠమని చెప్పారు.విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు, నమూనాలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు.మండల స్థాయి నుంచి జిల్లాస్థాయికి ప్రయోగాలు తీసుకువచ్చిన ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రజలకు ఉపయోగపడే విధంగా అవసరాలను గుర్తించి వాటిని ఆవిష్కరణలు చేయాలని సూచించారు.అభివృద్ధి చెందిన భారతదేశం %-% స్వయం సమృద్ధి భారతదేశం అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన భవిష్యత్ భారత నిర్మాణానికి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు.జిల్లాలో ఈసారి ప్రదర్శనలో 200కి పైగా ప్రయోగాలు తీసుకువచ్చిన ప్రతి విద్యార్థి విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.చిన్న ఇన్నోవేషన్ల కూడా ప్రపంచస్థాయిలో ప్రభావం చూపగలవని,ప్రతి ఒక్కరు తమ ప్రయత్నాలను ప్రజలకు నిజమైన ఉపయోగం కలిగేలా చేయాలని అన్నారు.జిల్లాస్థాయిలో నిర్వహించిన ప్రదర్శన కోసం కృషిచేసిన ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలంపూర్ శాసన సభ్యులు విజయుడు మాట్లాడుతూ... సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థుల శాస్త్రీయ ఆలోచన,సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఒక అద్భుత వేదికని అన్నారు.అనంతరం ప్రదర్శనలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను కలెక్టర్,ఎమ్మెల్యేలు పరిశీలించారు.విద్యార్థులు తమ ప్రాజెక్ట్‌లను వివరించగా,వారు ఆసక్తిగా విని,అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ లక్ష్మి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ గౌడ్,జిల్లా సైన్స్ అధికారి భాస్కర్ పాపన్న,పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక దేవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీలా రేవంత్ మాటలు

**హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం)**

రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లా డుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్




కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి, హైదరాబాద్ శ్రేయస్సు గురించి మాట్లాడితే.. రేవంత్ రెడ్డి అంతా సొల్లు మాట్లాడారని విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో ఆర్థిక అరాచకత్వం సాగింది' అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కూడా మాజీ మంత్రి మండిపడ్డారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో నువ్వు ఆహ్వానించిన ప్రముఖులే తెలంగాణ ఆర్థిక ప్రగతిని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్బీఐ గవర్నర్ సుబ్బారావు మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ఒకసారి వీడియో పెట్టుకుని చూడాలని సూచించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ అద్భుతమైన ఆర్థిక ప్రగతిని సాధించిందని, మూడు రెట్ల జీఎస్‌డీపీని సాధించిందని, మూడు రెట్ల తలసరి ఆదాయం పెరిగిందని వారు కేసీఆర్ పాలనను మెచ్చుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యేను కొంటూ రూ.50 లక్షలతో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు. రూ.50 కోట్లకు రేవంత్ పీసీసీ పదవి కొనుకున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌కు ఒక స్టాండ్, సిద్ధాంతం, పద్ధతి లేదన్నారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేసిందే కేసీఆర్ అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని ఎద్దేవా చేశారు. నీళ్ళ మంత్రి ఉత్తమ్‌కు సగం సగం నాలెడ్జ్ మాత్రమే ఉందంటూ మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్ చేశారు.



శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవం ను ప్రారంభిస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్



విద్యార్థులు చేసిన గణిత నమూనాలను పరిశీలిస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, పాఠశాల కరస్పాండెంట్ బోయ లక్ష్మణ్ లు


## బాబుల్ రెడ్డినగర్ శ్రీ విద్యానికేతన్‌లో జాతీయ గణిత దినోత్సవం

బుద్వేల్, డిసెంబరు 22 (నమస్తే ఉదయం) : గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకుని సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ బాబుల్ రెడ్డినగర్ లో గల శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బోయ లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ పాల్గొని విద్యార్థులు చేసిన ప్రదర్శనలను తిలకిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తి ని పెంపొందిం చడానికి శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందించదగినదిగా ఉం దన్నారు. గణిత నమూన ల ప్రదర్శన, సమస్య పరిష్కార కార్యక్రమాలు, సంఖ్యలతో వినోదాత్మక కార్యకలాపాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడేవిగా ఉన్నాయన్నారు. విద్యార్థులు చురుకుగా గణిత ప్రదర్శనలలో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన పాఠశాల కరస్పాం డెంట్ బోయ లక్ష్మణ్ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన కృషి ప్రపంచానికి అదర్శమన్నారు. గణిత శాస్త్రం విద్యార్థులు తార్కిక ఆలోచన శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతతో పాటు అత్మ విశ్వాసాన్ని పెంచుతాయన్నారు. గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులు భయపడకుం డ గణిత శాస్త్రాన్ని నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎం ప్రభాకర చారి, ప్రధాన కార్యదర్శి జి. శరవణ్ కుమార్. కోశాధికారి ఎస్ ఆర్ రజనీకాంత్, ఎ. యాదగిరి, ఎండీ వాజీద్, కరుణాకర్, పి. మనోహార్, కిరణ్. మధుసూదనారావు, రాజేంద్రప్రసాద్ లతో పాటు జాతీయ గణిత దినోత్సవాన్ని దగ్గరుండి ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు శ్రీనాథ్, హారిక సౌజన్యలు పాల్గొన్నారు.

## 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**మొదటి పేజీ తరువాయి...**

ఆమోదం కూడా తెలిపింది. అయితే రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించడాన్ని రాజ్యాంగ విరుద్ధమంటూ అక్టోబర్‌లో హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్లు లేకుండా పీూజ, గ్రాజ ఎన్నికలు జరపకూడదని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం పరిమితిని తొలగించాలని ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభలో తీర్మానాలు, పార్లమెంటులో ప్రైవేట్ బిల్లులు, ఢిల్లీలో ధర్నాలు వంటి చర్యలకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. మరి జనవరి 2 నుంచి జరిగే శీతాకాల సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలపై అన్ని పార్టీలు, బీసీ సంఘాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.




వ్యవసాయ కళాశాల బి హాస్టల్

## రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

**ఆలస్యంగా తినడం వల్లే ఇబ్బంది. ఫుడ్ పాయిజన్ కాదన్న చీఫ్ వార్డెన్**

బుద్వేల్, డిసెంబరు 22 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల బీ హాస్టల్ లో గత శనివారం సాయంత్రం జరిగిన హాస్టల్ డే లో ఏర్పాటు చేసిన భోజనం తిన్న సుమారు 40 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి స్వల్ప అస్వస్థతకు గురైనారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే... ఈ నెల 20న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల బీ హాస్టల్ (కృషి నిలయం) లో హాస్టల్ డే వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హాస్టల్ డే సందర్భంగా కోడి కూర, చేపల కూర వండారు. కళాశాల అసోసియేట్ డీన్, హాస్టల్ చీఫ్ వార్డెన్ గా ఉన్న డాక్టర్ ఎం గోవర్ధన్ తో పాటు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు కూడా విద్యార్థులతో కలసి భోజనం చేశారు. భోజనం చేసిన వారిలో నలభై మంది విద్యార్థులకు స్వల్ప అస్వస్థత ఏర్పడింది. వాంతులు, విరేచనాలు చేసుకున్నారు. దీంతో హాస్టల్ వార్డెన్ తదితరులు విద్యార్థులకు ఆరాంఘర్ వద్ద గల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స జరిపించారు. అనంతరం విద్యార్థులు తమ స్వగ్రామాలకు వెళ్లిపోయారు.

**ఫుడ్ పాయిజన్ జరుగలేదు : చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎం గోవర్ధన్ :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరిగిందన్న వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదని చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎం.గోవర్ధన్ తెలిపారు. శనివారం బీ హాస్టల్ లో హాస్టల్ డే నిర్వహించారని, అందులో కొంతమంది విద్యార్థులు ఆలస్యంగా తినడం వల్ల అజీర్తి అయిందన్నారు. వెంటనే వారికి చికిత్స అందించడం జరిగిం దన్నారు. అంతకు మించి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. విద్యార్థులందరు సురక్షితంగా ఉన్నారన్నారు. ప్రచార మాధ్యమాల్లో వచ్చే పుకార్లను నమ్మవద్దన్నారు. ఈ హాస్టల్ డే లో తనతో పాటు వర్శిటీ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి కూడా విద్యార్థులతో కలసి భోజనం చేయడం జరిగిందన్నారు. తమకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదన్నారు. కొంతమంది విద్యార్థులు ఆలస్యం గా తినడం వల్ల మాత్రమే కొంత ఇబ్బంది పడ్డారని, అయితే ఇది ఫుడ్ పాయిజన్ ఏ మాత్రం కాదని ఆయన తెలిపారు.



హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన బీజేపీ నాయకులు

## డివిజన్‌ల విభజనలో అవకతవకలు

**హై కోర్టులో ఫిటిషన్ దాఖలు చేసిన బీజేపీ నాయకులు**

బుద్వేల్, డిసెంబరు 22 (నమస్తే ఉదయం) గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎం సీ) పరిధిలో చేపట్టిన డివిజన్ ల విభజన ప్రక్రియ లో అనేక అవకతవకలు, ప్రజా స్వామ్యానికి విరుద్ధమైన నిర్ణయాలు చోటు చేసుకున్నాయని పేర్కొంటు సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన బీజేపీ నాయకులు హై కోర్టు లో ఫిటిషన్ దాఖలు చేశారు. ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకోలేదని, విభజన బౌగోళిక పరిస్థితులను, జనాభ ప్రమాణాలను పరిగణలోకి తీసుకోకుండ డివిజన్ల చేపట్టారన్నారు. ఈ విభజన వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే ప్రమాదాలు లేకపోలేదన్నారు. హై కోర్టులో ఫిటిషన్ దాఖలు చేసిన వారిలో బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, పొన్నమోని మల్లేశ్ యాదవ్, షాబాద విజయ్ కుమార్, దేవర శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, గౌరిగె రాజు పహిల్వాన్, వెంకటేశ్, న్యాయవాదులు అంటోని రెడ్డి, అవినాశ్ రావు లు ఉన్నారు.

## క్రైస్తవ సమాజం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి

**గోనె సోలోమొన్ రాజు**



హైదరాబాద్, డిసెంబరు 22 (నమస్తే ఉదయం): క్రైస్తవ సమాజం సంక్షేమం, భద్రత కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, ఆయనకు క్రైస్తవ సమాజం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (టీయుసీపీఏ) ప్రధాన కార్యదర్శి గోనె సోలోమోన్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ని తమ సంఘం ఆధ్వర్యంలో కలసి పలు వినతులు అందజేయడం జరిగిందన్నారు. వాటిలో ప్రధాన మైన క్రైస్తవులకు రక్షణ గురించి త్వరలో చట్టసభలలో చట్టాన్ని తీసుకువస్తామని ప్రభుత్వ క్రిస్మస్ వేడుకల సందర్భంగా చెప్పడం సంతోషకరం అన్నారు. నియోజకవర్గాల వారిగా క్రైస్తవులు ఎవరైన మరణించినప్పుడు సమాధి చేయడానికి కావాల్సిన సమాధుల తోట స్థలాలను కూడా ముఖ్యమంత్రి ఇవ్వడానికి అంగీకరించడం మంచి పరిణామం అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎక్కడ సమాధుల తోటకు స్థలాలు ఇచ్చిన బాగుంటుందన్నారు. క్రైస్తవ సమాజానికి అండగా ముఖ్యమంత్రి ప్రతి సందర్భంలో నిలిచారన్నారు. క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి తో పాటు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు వేల క్రైస్తవ చర్చిలకు రూ.30 వేల చొప్పున అలంకరణ ల కోసం ఇస్తుండటం కూడా శుభ పరిణామం అన్నారు. క్రైస్తవ ప్రార్థన మందిరాలు, క్రైస్తవులు, సేవకులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉందన్నారు.



కేంద్ర మాజీ మంత్రి జి వెంకట స్వామి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, వర్సిటీ ఉన్నతాధికారులు

## కేంద్ర మాజీ మంత్రి జి వెంకటస్వామికి నివాళులు

బుద్వేల్, డిసెంబరు 22 (నమస్తే ఉదయం) కేంద్ర మాజీ మంత్రి జి వెంకటస్వామి వర్ధంతిని సోమవారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరి పాలన భవనంలో నిర్వహించారు. వర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య జి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, వర్శిటి ఉన్నతాధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ఎం బలరాం, డాక్టర్ కేబీ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి



శ్రీరామ్ నగర్ లో ఎంపీ కొండి విశ్వేశ్వర్ రెడ్డి సర్పంచ్ మాట్లాడుతున్న దృశ్యం.

**చేవెళ్ల ఏంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి... చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య**

**మండలంలో నూతనంగా సర్పంచులు బాధ్యతల స్వీకరణ**

మొయినాబాద్, డిసెంబర్ 22(నమస్తే ఉదయం) గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు నూతన సర్పంచులు కార్యవర్గంతో ప్రణాళిక చేసుకొని ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసుకోవాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మొయినాబాద్ మండలంలో 19 గ్రామ పంచాయతీలకు 18 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నుకున్న సర్పంచులు ప్రమాణస్వీకారాన్ని స్వీకరించారు కనకమామిడి గ్రామ సర్పంచ్ నేడు మంగళవారము ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో జరిగిన ప్రమాణ స్వీకారానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి శ్రీరాంనగర్ బాకారం రెడ్డిపల్లి గ్రామాలను సందర్శించి నూతనంగా గెలిచిన సర్పంచులను అభినందించి సన్మానించారు ప్రమాణస్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామాల అభివృద్ధికి తనవంతు శాయశక్తుల నిధులు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కేసు రత్నంబిజెపి నాయకులు చన్వల్లి ప్రభాకర్ రెడ్డి అంజన్ కుమార్ కంజల్ రా ప్రకాష్ శ్రీరామ్ నగర్ సర్పంచ్ గీత మహిపాల్ బాకారంసర్పంచ్ ఎలుగని వెంకటేష్ గౌడ్ శ్రీరామ్నగర్ ఉపసర్పంచ్ సుమలత మెయిన్ రెడ్డి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గ్రామాలకు సర్పంచులు కీలకం ఎమ్మెల్యే యాదయ్య..**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు ఎంతో కీలకమని చివరి ఎమ్మెల్యే కాల యాదయ్య అన్నారు మండల పరిధిలోని యతిమారుపల్లి తోల్కట్ట గ్రామాలలో జరిగిన సర్పంచ్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్లను అయినా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో కీలకమని సూచించారు గ్రామాలను అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత సర్పంచ్ లేదని తెలిపారు. మండలంలో 19 గ్రామ



ఎమ్మార్పల్లిలో సర్పంచ్ పాలకవర్గాన్ని సన్మానించిన చెవల ఎమ్మెల్యే కాల యాదయ్య.

పంచాయతీల్లో 18 గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నుకున్న సర్పంచులు ప్రమాణ స్వీకారం చేయడంతో ఆయా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. అమలాపురం గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మద్యపాగ కృష్ణ ప్రమాణ స్వీకారం లో పలువురు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సన్మానించారు ఈ సందర్భంగా కార్మూరి ఆనంద్ రామ నాయకులు కలిసి ఆయనను సన్మానించడంతో ఆ గ్రామంలో ఆనందోత్స మధ్య యువకులు నాయకులు సంతోషపడ్డారు.

**సర్పంచులకు బాధ్యతలు అప్పగించిన అధికారులు..**

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సర్పంచిగా గెలుపొందిన వారందరికీ స్పెషల్ ఆఫీసర్లుగా పనిచేసిన అధికారులు సర్పంచ్లకు బాధ్యతలు ప్రమాణస్వీకారం నిర్వహించారు మండల పరిధిలోని భాకరంలో తాసిల్దార్ గౌతమ్ కుమార్ రెడ్డి పల్లి లో ఎంపీడీవో సంధ్య శ్రీరామ్ నగర్ లో ఎంపీ ఓ వెంకటేశ్వర రెడ్డిలు సంబంధించిన శాఖల అధికారులు సర్పంచ్లకు ప్రమాణస్వీకారంతోపాటు బాధ్యతలను అప్పగించారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలి

### గద్వాల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్, మాజీ జెడ్పి చైర్మన్ సరిత


### గద్వాల నియోజకవర్గంలో కొలువుదీరిన కొత్త గ్రామపంచాయతీ పాలకవర్గాలు



నూతన సర్పంచ్ లను సన్మానిస్తున్న గద్వాల నియోజకవర్గం ఇంచార్జీ సరిత




జాంపల్లి సర్పంచ్ శారదమ్మను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పీటిసి పద్మావెంకటేశ్వర్ రెడ్డి



గట్టు సర్పంచ్ ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం) గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని గద్వాల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్, మాజీ జెడ్పి చైర్మన్ సరిత అన్నారు. సోమవారం గద్వాల నియోజక వర్గంలో గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు, మల్దకల్ మండలా లో కొత్త పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి. ఆయా పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల నుంచి గెలుపొందిన సర్పంచులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. గద్వాల నియోజకవర్గం లో 121 గ్రామ పంచాయతీలు ఉండగా, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. ధరూర్ మండలం చింతరేవుల గ్రామ సర్పంచ్ గా రాజేష్, భీంపురం సర్పంచ్ గా గాళ్ల రఘు, రేవులపల్లి గ్రామ సర్పంచ్ గా దోలు శృతి, వామన్ పల్లి సర్పంచ్ గా పర్నికారెడ్డి, ఉప్పేర్ గ్రామ సర్పంచ్ గా మహేశ్వరమ్మ, నీళ్లహళ్లి గ్రామ సర్పంచ్ గా రంగారెడ్డి, కొత్తపాలెం సర్పంచ్ గా వడ్డే రామకృష్ణ, కోతులగిద్ద సర్పంచ్ గా కుర్వగోవిందమ్మ, మన్నాపురం గ్రామ సర్పంచ్ గా మమతా యువరాజు, దోర్నాల సర్పంచ్ గా విజయమ్మ, జాంపల్లి సర్పంచ్ గా శారదమ్మ, ధరూర్ సర్పంచ్ గా డీఆర్ విజయ్, పార్చర్ల సర్పంచ్ గా వెంకటేశ్వరమ్మ, చిన్నపాడు సర్పంచ్ గా భూపలి సవరన్న, పెద్దపాడు సర్పంచ్ గా దేవరాజు, ర్యాలంపాడు సర్పంచ్ గా వెంకట్రామిరెడ్డి, మార్లబీడు సర్పంచ్ గా ఆనంద్, ఓబులోంపల్లి సర్పంచ్ గా శంకరమ్మ, బూరెడ్డి పల్లి సర్పంచ్ గా విజయ్ కుమార్ మాల్దొడ్డి సర్పంచ్ గా పరమేష్, గూడెందొడ్డి సర్పంచ్ గా పద్మావతి , గార్లపాడు సర్పంచ్ గా పరిమళ, ఖమ్మంపాడు సర్పంచ్ గా సవారన్నలతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు , వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా ముందుండి గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళ్తానని ఎలక్షన్ ఉన్నప్పుడు మాత్రమే పార్టీలు తర్వాత గ్రామంలోని అందరం సమైక్యంగా ముందుకు సాగి గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్లేందుకు గ్రామస్తులు సహాయ సహకారాలు ఎంతో ముఖ్యమని తెలియజేశారు. అనంతరం నూతన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను, వార్డు మెంబర్లను వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు శాలువాలతో సన్మానించి అభినందించారు.



# కోతులగిద్ద గ్రామ అభివృద్ధియే నా లక్ష్యం

### అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(నమస్తే ఉదయం) కుర్వ గోవిందమ్మ అనే నేను కోతులగిద్ద గ్రామపంచాయతీ సర్పంచ్ గా దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.. అంటూ ధరూర్ మండలం కోతుల గిద్ద గ్రామంలో నూతన గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కుర్వ గోవిందమ్మ సోమవారం అట్టహాసంగా ఉప సర్పంచ్ తన వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం ఆమె మాట్లాడుతూ కోతులగిద్ద గ్రామ అభివృధి కోసం అనునిత్యం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన పాలక వర్గాన్ని నాయకులు శ్రీనివాస్ రావు, గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడి

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీచ్ పల్లికి బలమైన గాయాలు





కొత్తకోట, డిసెంబర్ 22( నమస్తే ఉదయం) కొత్తకోట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏర్పడిన మనస్పర్థల కారణంగా దాడులు జరిగాయి. సర్పంచ్ ఎన్నికలు గెలుపొందిన అభ్యర్థి సర్పంచిగా ప్రమాణస్వీకారం ముగిసిన వెంటనే దాడులు జరిగిన సంఘటన కొత్తకోట మండలంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని నాటవెల్లి గ్రామానికి చెందిన కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచుపల్లి యాదవ్ సర్పంచ్ గా తన మద్దతుదారుడు ప్రశాంతును గెలిపించుకొని సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన కొందరు బీచుపల్లి యాదవ్ ను దూషించారు. ఈ విషయం తెలుసుకున్న బీచుపల్లి యాదవ్ నన్ను ఎందుకు దూషిస్తున్నారని అడగడానికి అనుచరులతో ఇంటికి వెళ్ళాడు. ఇదే అదునుగా భావించిన ప్రత్యర్థులు ఇంటి మిద్దె పై ఉండి బండలతో దాడి చేశారు. ఈ దాడిలో బీచుపల్లి యాదవ్, రాజు, విష్ణు,రవి,అబ్దుల్లాకు గాయాలు అయ్యాయి. తలకు బలమైన గాయాలైన బీచుపల్లి యాదవ్, రాజును మెరుగైన చికిత్స కోసం మహబూబ్ న గర్ కు తరలించారు.



# మా విధులను నిజాయితీగా నిర్వహిస్తాం

### నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామ నూతన సర్పంచ్ విజయ భారతి

### నందిమల్ల ఎక్స్ రోడ్డులో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం

అమరచింత, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం)మా విధులను శ్రద్ధసక్తులతో నిజాయితీగా నిర్వహిస్తామని గ్రామ అభివృద్ధికి పాటుపడతామని అమరచింత మండలం నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామ నూతన సర్పంచ్ విజయభారతీ, ఉప సర్పంచ్ పరిగి భాస్కర్ తదితర వార్డు సభ్యులు పెద్ద ఎత్తున ప్రమాణం చేశారు. సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శేకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అంగరంగ వైభవంగా జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలకు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని నూతన పాలకులు చెప్పారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు, చుక్క సుజాత, రాజేశ్వరీ, స్వప్న, పావని, చుక్క కృష్ణవర్ధన్‌రెడ్డి, చిన్న భీమన్న, గ్రామ పంచాయతీ సెక్రటరీ శేకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గువ్వలదిన్నె గ్రామ సర్పంచ్‌గా ఆంజనేయులు, ఉపసర్పంచ్‌గా మల్లేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(నమస్తే ఉదయం)కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో నూతన పాలకవర్గం పంచాయతీ సెక్రెటరీ లింగన్న ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచిగా, ఉప సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన ఆంజనేయులు, మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా ముందుండి గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తానని ఎలక్షన్ ఉన్నప్పుడు మాత్రమే పార్టీలు తర్వాత గ్రామంలోని అందరం సమైక్యంగా ముందుకు సాగి గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్లేందుకు గ్రామస్తులు సహాయస సహకారాలు ఎంతో ముఖ్యమని తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సారధ్యంలో గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కంకణ బద్ధుడనై పని చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మొదటి తీర్మానం నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణం కొరకు తీర్మాణం చేయడం జరిగింది. నూతన పాలకవర్గాన్ని గ్రామస్తులు శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు 'మీ డబ్బు.. మీ హక్కు' ప్రత్యేక శిబిరం

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(నమస్తే ఉదయం): ప్రజలు క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమయిన ఆస్తులను తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ' మీ డబ్బు - మీ హక్కు ' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23 న (నేడు) జనగాం కలెక్టరేట్ లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, భీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులు యజమానులకు చేరేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలన్న ఉద్దేశ్యంతో ఆర్బీఐ, ఐఆర్డీఎఐ, పిఎఫ్ఆర్డిఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా కంపెనీలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయన్నారు. శిబిరంలో ఆస్తులు క్లెయిమ్ ల విధానం పై మార్గ నిర్దేశం చేస్తారన్నారు. బ్యాంకుల్లో పదేళ్లకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న పౌరులు ఉద్గం వెబ్ సైట్ ద్వారా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ప్రమాణ స్వీకారం చేసిన కడవెండి గ్రామపంచాయతీ పాలకవర్గం

### కడవెండి గ్రామ సర్పంచ్ (మహారాజ్) గా భాషిపాక రాములు

### ఉపసర్పంచ్‌గా నక్క రేణుక-కొమురయ్య

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం) : జిల్లాలోని దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామ సర్పంచ్ (మహారాజ్) గా బాహిపాక రాములు, ఉపసర్పంచ్ గా 10 వ వార్డ్ నుండి గెలుపొందిన నక్క రేణుక-కొమురయ్య, 12 వార్డ్ సభ్యులకు గాను 1 వ వార్డ్ నుండి బస్వా అజయ్, 2 వ వార్డ్ నుండి నీలసర్ప అంజమ్మ -ప్రభాకర్, 3 వ వార్డ్ నుండి భాషిపాక అనూష-సతీష్, 4 వార్డ్ నుండి భాషిపాక కుమారస్వామి, 5 వార్డ్ నుండి పడమటింటి బాలనర్సయ్య, 6 వ వార్డ్ నుండి సీతల రజిత-గట్టయ్య, 7 వ వార్డ్ నుండి కాషబోయిన లక్ష్మి-నగేష్, 8 వ వార్డ్ నుండి మరసాని శ్రీను, 9 వ వార్డ్ నుండి పడకంటి ఆంజనేయులు, 11 వ వార్డ్ నుండి సుడిగెల ఐలయ్య, 12 వ వార్డ్ నుండి సుడిగెల మహేష్ లను సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి గుగులోత్ పాండు నాయక్ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం వారితో ప్రమాణం స్వీకారం చేపించారు. అనంతరం గ్రామ పంచాయతీ రిజిస్టర్ లో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు అందరు సంతకాలు చేశారు. తర్వాత గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులను పూల మాల తో, శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భాషిపాక రాములు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాన్నారు. గ్రామం లో ఎటువంటి సమస్యలు ఉన్న సూక్ష్మంగా పరిశీలించి వాటి పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు. అలాగే శివాలయం, దుర్గామాత ఆలయల నిర్మాణాలను, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారం తో సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, బిఆర్ఎస్ గ్రామ ఇంచార్జి బస్వా మల్లేష్, మండల అధికార ప్రతినిధి సుడిగెల హన్మంతు, సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు, మాజీ ఎంపీటీసీ దుబ్బాక, మాజీ సర్పంచ్ పడమటింటి కొమురయ్య, ఎండీ మజార్ పాషా, కవిత-రత్నాకర్ రెడ్డి, మాజీ పాక్స్ వైస్ నక్క రమేష్, కాషాబోయినా యాకన్నా,సూలుగురి మహేష్, ఉడుత రాజ్ కుమార్, దరగాని కస్తూరి బాయీ, రఫీల్ రెడ్డి, బాల్ శేవరెడ్డి, అంజిరెడ్డి, కశబోయిన మల్లేష్, మునగాల లక్ష్మీనారాయణ, కోలా యాదగిరి, గ్రామపంచాయతీ కారోబార్ బత్తిని వెంకన్న,హెల్పేర్ ఐలయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తో వీసీ లో జిల్లా కలెక్టర్

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22(నమస్తే ఉదయం): రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్, స్మాల్ ఫోటోగ్రాఫ్, ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు, ఆర్డీ ఓ లు, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తా



ఈర్లదిన్నె గ్రామ సర్పంచ్ గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి



మాజీ సర్పంచ్ చుక్క లక్ష్మమ్మ ఆశిరెడ్డి తో నూతన సర్పంచ్ వెంకటమ్మ, వెంకట్ రెడ్డి దంపతులు



ఈర్లదిన్నె గ్రామపంచాయతీ నూతన పాలకమండలి సభ్యులు

### ఈర్లదిన్నె గ్రామ సర్పంచ్ చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి

### ఈర్లదిన్నె గ్రామం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

అమరచింత, డిసెంబర్22(నమస్తే ఉదయం) గ్రామ ప్రజల సమన్వయం, మాజీ సర్పంచ్ చుక్క లక్ష్మమ్మ ఆసిరెడ్డి ల సూచనల తో గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఈర్లదిన్నె గ్రామ సర్పంచ్ గా చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం అమరచింత మండలంలోని ఈర్లదిన్నె గ్రామ సర్పంచ్ గా చుక్క వెంకటమ్మ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ గా మొరెడ్డి లక్ష్మమ్మతో పాటు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ , వార్డు మెంబర్లచేత అమరచింత ఎంపీడిఓ శ్రీనివాసులు ప్రమాణ స్వీకరం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గంతో పాటు మాజీ సర్పంచ్ చుక్క లక్ష్మమ్మ చిన్న ఆశిరెడ్డిలను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటమ్మ మాట్లాడుతూ...గ్రామంలో పార్టీలకతీతంగా, ఐక్యమత్యంతో గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలు ఎంతో నమ్మకంతో నాకు ఓటు వేసి గెలిపించాలని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ ఆశిరెడ్డి మాట్లాడుతూ... నూతన సర్పంచ్, సభ్యులు సమన్వయంతో గ్రామ ప్రజల అవసరాల కలుగునంగా అభివృద్ధిని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ సర్పంచ్ చుక్క చిన్న ఆశిరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చుక్క వెంకట్ రెడ్డి వార్డు మెంబర్లు మొరెడ్డి సహదేవులు, చుక్క లింగారెడ్డి, గడ్డల సహదేవమ్మ, మున్నెప్ప, శివలింగమ్మ, కుంచెరవి, మొరెడ్డి దామోదర్‌రెడ్డి, నాయకులు మరాఠి లక్ష్మారెడ్డి,మొరెడ్డి వెంకట్ రెడ్డి, చుక్క ముద్దిరెడ్డి మొరెడ్డి ప్రభాకర్, వదిగడ్డ వెంకటయ్య, శివన్న, ఆటో శివన్న, నల్లారెడ్డి,రామిరెడ్డి, చుక్క చెన్నారెడ్డి, సుదర్శన్, ఆంజనేయులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## శాఖల మధ్య సమన్వయ లోపం మూలంగానే

# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో జాప్యం

### ఎంపి రఘునందన్ రావు

### అధికారుల తీరుపై మండిపడ్డ ఎంపి, ఎమ్మెల్యే



పటాన్ చెరు, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం): అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా జాతీయ రహదారి విస్తరణ పనులు ఆలస్యం అవుతున్నాయంటూ మెదక్ ఎంపి రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశించారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మదీనాగూడ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు చేపడుతున్న 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతున్నాయని,శాఖల మధ్య సమన్వయం లేకపోవడం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ ఎంపి రఘునందన్ రావు, పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ రహదారుల సంస్థ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆర్ అండ్ గెస్ట్ హౌస్ లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఎమ్మెల్యే జాతీయ రహదారుల సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. బిహెచ్ఇఎల్ నుండి రుద్రారం వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతూ ఉండడం వల్ల నిత్యం రహదారిపై ప్రయాణించే లక్షలాదిమంది ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇస్నాపూర్, లక్డారం, రుద్రారం తదితర గ్రామాల పరిధిలో మంచినీటిని సరఫరా చేసే పైపులైన్లు ధ్వంసం కావడం మూలంగా కాలనీలకు మంచినీటి సరఫరా నిలిచి, తాగునీటి కొరత ఏర్పడుతోందని.. ప్రజలు తిరగబడే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై పలు సందర్భాల్లో సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే ఇందుకు కారణమని పేర్కొన్నారు. జాతీయరహదారి విస్తరణ పనుల తీరుపై ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

**అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఎంపి**

వివిధ శాఖల అధికారుల తీరుపై జాతీయ రహదారి విస్తరణ పనుల తీరుపై ఎంపీ రఘునందన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు చేపట్టిన విస్తరణ పనుల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు.కావాల్సినన్ని నిధులు ఇచ్చి పనులు చేయమంటే సమన్వయ లోపంతో ప్రజలను ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎంపి నిలదీశారు.. పనులు చేసేప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను తమ దృష్టికి ఎందుకు తీసుకు రావడంలేదని ప్రశ్నించారు. సర్వీస్ రోడ్ పూర్తి చెయ్యకుండా ప్రధానరహదారిపైకి రాకుండా గ్రిల్స్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంత ఇబ్బంది అవుతుందో ఆలోచించరా అని ప్రశ్నించారు. లింగంపల్లి బ్రిడ్జి నుంచి రింగ్ రోడ్ వరకు సర్వీస్ రోడ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పక్షం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి పనులకు ఇబ్బంది లేకుండా సహకరించాలని కోరారు.జాతీయ రహదారుల అధికారులు,విద్యుత్ అధికారులు సమన్వయంతో పని చేయకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు.రోడ్ పై మట్టి,దుమ్ము లేస్తుంటే పీసీబీ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.తిరిగి జనవరి పదో తేదీన సమీక్ష నిర్వహిస్తామని,ఆ లోపు చెప్పిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు.లేనిపక్షం లో అధికారులు,కాంట్రాక్టర్ పై చర్యలు తప్పవని హెచ్చరించారు.నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను తొలగించడం పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో నూతన డి.ఎస్.పి కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### 12 కోట్ల రూపాయల నిధులతో ఆధునిక వసతులతో నిర్మాణం





పటాన్ చెరు, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం): పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ ఆఫీస్ సమీపంలో 12 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో నూతనంగా నిర్మించ తలపెట్టిన డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం భవన నిర్మాణ పనులకు సోమవారం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతులతో విశాలమైన గదులతో 35 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తుల భవనంగా కార్యాలయాన్ని నిర్మించబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రస్తుత డీఎస్పీ కార్యాలయం భవనాన్ని పూర్తిగా తొలగిస్తున్న నేపథ్యంలో నూతన కార్యాలయాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పలువురు నేతలు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సీనియర్ సిటిజెన్లకు అందేలా కృషి చేస్తా

### మందముల పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ సర్కిల్ ) డిసెంబర్ 22 ( నమస్తే ఉదయం ):- రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సీనియర్ సిటిజెన్లకు వర్తింప చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సీనియర్ సిటిజనులకు వర్తింప చేస్తానని అన్నారు. తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కణ చేశామన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలోనే పరిష్కార మార్గం చూపిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్, షేర్ నరసింహ రెడ్డి, నారాయణ గౌడ్, పాపి రెడ్డి, మోరే అంజి రెడ్డి, మందుముల అంజి రెడ్డి, వీరేశం గుప్తా, లింగా రెడ్డి, సిహెచ్ పురుషోత్తం రెడ్డి, వెంకటేశం, పి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యువత ఉపాధి రంగాలపై యువత ఉపాధి రంగాలపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( నాచారం డివిజన్ ) డిసెంబర్ 22 ( నమస్తే ఉదయం ):- విద్యావంతుడైన ప్రతి ఒక్కరు ఉపాధి రంగాలపై దృష్టి సాధించాలని బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నాచారం మెయిన్ రోడ్ వద్ద శ్రీనివాస శర్మ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస టెక్స్టైల్స్ రొంబ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యావంతులైన ప్రతి ఒక్కరు నిరుద్యోగులుగా మారకుండా ఉపాధి రంగాలపై దృష్టి సారించాలని అన్నారు. సంక్షేమ పథకాలను వినియోగించుకొని యువత వ్యాపార రంగాల్లో రాణించాలని యువతకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






సివరేజ్ లైన్‌ను అక్రమంగా వినియోగిస్తున్న బహుళ అంతస్తుల భవనాల కనెక్షన్ కట్ చేస్తున్న జలమండలి అధికారులు

## జలమండలికి సివరేజ్ పన్ను చెల్లించాలి: జీఎం సాయిలక్ష్మి

రాజేంద్రనగర్,డిసెంబర్ 22(నమస్తే ఉదయం) జలమండలి అక్రమ మంచినీటి ,డ్రైనేజీ కనెక్షన్ల పై దృష్టి సారించింది. మంచినీటి వినియోగదారులు నీటి బిల్లుతోపాటు సివరేజ్ బిల్లు చెల్లించాల్సి ఉంటుందని జిఎం సాయి లక్ష్మి తెలిపారు. సోమవారం రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లి లో గల బహుళ అంతస్తుల భవనాల దారులు మంచినీటి కనెక్షన్ లేకపోయినా సివరాజ్ కనెక్షన్ ను వాడుతున్నారు. జలమండలి నిబంధనల ప్రకారం సివరేజ్ పన్ను చెల్లించిన వారికే వినియోగించుకోవాలని ఉంటుంది. అక్రమంగా సివరాజ్ లైన్ వినియోగిస్తున్న ఈ భవనాలకు సివరేజ్ పైప్ లైన్ కనెక్షన్ తొలగించారు. ఈ తనిఖీలలో జలమండలి రాజేంద్రనగర్ హైదర్ గూడ సబ్ డివిజన్ డీజీఎం జోహార్ అలీ, జెడ్ ఐ లు అక్తర్, జావిద్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కిల్ కాంపిటీషన్‌లో ప్రతిభ చాటిన ఉద్యాన కళాశాల విద్యార్థులు

### అభినందించిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి



రాజేంద్రనగర్, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం) తెలంగాణ స్టేట్ స్కిల్ కార్పొరేషన్‌రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఇండియా స్కిల్ కాంపిటీషన్ 2025- 26 లో ఉద్యాన కళాశాల లో నాలుగో సంవత్సరం చదువుతున్న సాత్విక, షహనాజ్, ల్యాండ్ స్కేపింగ్‌లి విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రధమ బహుమతిని గెలుపొంది మెమొంటో ప్రశంసా పత్రం తో పాటు పదివేల రూపాయ నగదు బహుమతిని కూడా గెలుపొందారు.అదేవిధంగా పూల అలంకరణ విభాగంలో శాన్వి ద్వితీయ బహుమతిని గెలుపొంది మెమెంటో ప్రశంసా పత్రం తో పాటు 5 వేల రూపాయల నగదు బహుమతిని గెలుపొందింది. కార్యక్రమంలో గడ్డం వివేక్ వెంకటస్వామి, కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖ మంత్రి పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా శ్రీ కొండా లక్ష్మణ్ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ దండా రాజిరెడ్డి రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, విద్యార్థులు చదువుతోపాటు ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులకు ఉద్యాన రంగంలో అవసరమైన నైపుణ్యాభివృద్ధిని ఎప్పటికప్పుడు అందిస్తూ వారి ఉన్నతికి ఎల్లవేళలా తోడ్పడుతుందని తెలిపారు. డీన్ ఆఫ్ హార్టికల్చర్ %ు% డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జే. చీనా రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలో విజయం సాధించిన విద్యార్థు లను ప్రశంసించిన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రశాంత్ మాట్లాడుతూ..విద్యార్థులు చదువులో భాగంగా క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ప్రయోగాలను బోధిస్తున్నామని, దాని ద్వారా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విద్యార్థులు సదరన్ స్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించారని త్వరలో జరగబోయే ఆ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.



ఆర్టీసీ నూతన సర్వీసును ప్రారంభిస్తున్న అధికారులు

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రారంభం

రాజేంద్రనగర్, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం) సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని సులభతరం చేయడానికి టి జి ఎస్ ఆర్ టి సి, ఘర్ గచ్చిబౌలి ఐటీ కారిడార్ ప్రాంతాలను ఎల్ బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్ , ఇతర ప్రధాన ప్రాంతాలకు అనుసంధానించే బస్సు సేవలను ప్రారంభించింది. ఘర్, గచ్చిబౌలి ఐటీ కారిడార్‌లో పనిచేసే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, సురక్షితమైన, సకాలంలో సౌకర్యవంతమైన రవాణాను నిర్ధారించడానికి టి జి ఎస్ ఆర్ టి సి ఈ బస్సు సేవలను ప్రవేశపెట్టింది. ఈ సేవలు కనెక్టివిటీని మెరుగుపరచడం,రోజువారీ ప్రయాణికుల ప్రయాణ కష్టాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల అవసరాలను వివరంగా అధ్యయనం చేసి, డిమాండ్ ప్రయాణికుల రద్దీ ఆధారంగా, ఈ సేవలను సోమవారం నుండి ప్రారంభించారు. ఈ ప్రయోజనం కోసం 156/316 మార్గంలో మొత్తం 20 ట్రిప్పులు , 300/316 మార్గంలో సుమారు 24 ట్రిప్పులు అందించబడ్డాయని పేర్కొన్నారు.రూట్ 156/316–టైమింగ్స్- మెట్రో డీలక్స్,ఎల్బీ నగర్ నుండి 6:00, 6:45, 7:00, 8:15, 9:00, 14:10, 14:50, 15:35, 16:20, 17:05, దిల్ కుష్ నగర్ నుండి 6:10, 6:55, 7:40, 8:25, 9:10, 9:55, 10:35, 11:20, 12:05, 12:50, 14:20, 15:00, 15:45, 16:30, 17:15, 18:00, 18:40, 19:25, 20:10, 20:55, గచ్చిబౌలి నుండి 8:10, 8:50, 9:35, 10:20, 11:05, 11:50, 12:30, 13:15, 14:00, 14:45, 15:55, 16:35, 17:20, 18:05, 18:50, 19:55, 20:35, 21:20, 22:05, 22:50,రూట్ 3006/316 – సమయాలు – ఎలక్ట్రిక్ నాన్ ఎసి బస్సు హైటెక్ సిటీ నుండి: 6:00, 6:20, 6:40, 7:00, 7:20, 7:40, 16:10, 16:30, 16:50, 17:10, 17:50 %వాదీ% నగర్ నుండి: 6:15, 6:35, 6:55, 7:15, 7:35, 7:55, 10:35, 10:55, 11:15, 11:35, 11:55, 12:15, 16:25, 16:45, 17:05, 17:25, 17:45, 18:05 గచ్చిబౌలి నుండి: 8:20, 8:40, 9:00, 9:20, 9:40, 10:00, 12:40, 13:00, 13:20, 13:40, 14:00, 14:20, 18:30, 18:50, 19:10, 19:30, 19:50, 20:10 సర్వీసులు కొనసాగనున్నాయి. సోమవారం ఘర్ ఇన్ఫోబాన్ ప్రాంగణంలో కొత్త బస్సు మార్గాలను ప్రారంభించారు. ఘర్ ఇన్ఫోబాన్ జిఎం పి.ఎన్.రాజు, సి ఆర్ ఎం హెడ్ హేమలత, ఘర్ సేఫ్టీ %ు% సెక్యూరిటీ డీజీఎం విజయ్ పట్నాయక్, టీ జి ఎస్ ఆర్ టి సి రీజినల్ మేనేజర్ సుధా పరిమళ, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఓ) మాధవి, డిపో మేనేజర్ దిల్ సుఖ్ నగర్, సమత, రాజేంద్రనగర్ డిపో మేనేజర్ కృష్ణారెడ్డి మరియు హయత్ నగర్-2 డిపో మేనేజర్ శ్రీనివాసరావు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కార్యాలయ సమయాలను దృష్టిలో ఉంచుకుని, మెరుగైన ప్రాప్యత మరియు సౌలభ్యాన్ని నిర్ధారిస్తూ ఈ సేవలను ప్రవేశపెట్టారు. ప్రయాణీకుల ప్రతిస్పందన మరియు డిమాండ్ ఆధారంగా ఈ సేవలను మరింత మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ ధృవీకరించింది.ప్రయాణికుల అవసరాలను మరింత సమర్థవంతంగా తీర్చడానికి, హైదరాబాద్ రీజియన్ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ మార్గదర్శకత్వంలో హైదరాబాద్ రీజియన్ చురుకైన చర్యలు తీసుకుంటోంది.




## మత్స్యకారులు ఆర్థిక పరిపుష్టి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

పటాన్ చెరు, డిసెంబర్ 22 (నమస్తే ఉదయం): మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, సాకి చెరువులలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించిన మూడు లక్షల 50 వేల చేప పిల్లలను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విడిచిపెట్టారు. మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తోందని ఆయన తెలిపారు. ఈ అవకాశాలు మత్స్యకారులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గున్నాల నరసింహులు, జిల్లా మత్స్యశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎట్టయ్య , తదితరులున్నారు.

## క్రిస్మస్ సంబరాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...




మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 22 ( నమస్తే ఉదయం ):- క్రిస్మస్ సంబరాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ రాంనగర్ లోని ఎల్ సద్దాయి చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ శాంతులతో సోదర భావంతో ప్రేమను పంచుకుంటూ జీవనము కొనసాగించాలని క్రైస్తవులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డోలి రమేష్, పాస్టర్ శోభ, అరవింద్, అనీష్ అరవింద్, విక్టర్, సందీప్, సిద్ధు, ముత్తు లక్ష్మి, వరలక్ష్మి, జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733